తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్

శనివారం 22 మార్చి 2025

పేజీలు : 9


# ఓటర్ నవీకరణకు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 21 (జనం సాక్షి) (జనం సాక్షి):** ఓటరు జాబితా రూప కల్పన, నవీకరణకు రాజకీయ పార్టీలు సహ కరిం చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వ హించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడా రు. ఓటరు జాబితా పరిశుద్ధత చాలా ముఖ్యమైనదని, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్య త అందరిదీ అని ఆమె తెలిపారు. గత సంవత్సరం నవంబర్ నుండి ఈ నెల 20 వ తేదీ వరకు నూతన ఓటరు నమోదుకు నారాయ ణపేట నియోజకవర్గంలో ఫారం 6 ద్వారా 1294 దర ఖాస్తులు రాగా 1068 విచార ణ పూర్తి చేశారని, 48 పెండిం గ్ ఉన్నాయని తెలిపారు. మిగతా 2లో..

# ప్రశాంతంగా.. పది పరీక్షలు ప్రారంభం



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** నారాయణపేట జిల్లాలో శుక్రవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ (గ్రౌండ్ ) ఉన్నత పాఠశాలలో గల పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేసిపదో తరగతి పరీక్ష సరళని పరిశీలించారు. ఈ సందర్భ ంగా ఆమె తొలి రోజు పరీక్షకు వచ్చిన విద్యా ర్థుల శాతం ఎంత అని పరీక్షా కేంద్రం సీ ఎస్ విశ్వనాథ్ ను అడిగగా వంద శాతం నమో దు ఉందని ఆయన కలెక్టర్ కు తెలిపారు. ప్రస్తుత వాతావ రణ పరిస్థితుల దృష్ట్యా పరీక్ష లకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుం డా జిల్లా యం త్రాంగం చర్యలు చేపట్టిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

**పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ క్రాంతి**

**సంగారెడ్డి ప్రతినిధి, మర్చి 21( జనం సాక్షి)**

శుక్రవారం నుంచి ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని కలెక్టర్ కాంతి వల్లూరి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని రిషి పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. నేటి నుండి వచ్చేనెల 2 తేదీ వరకు సంగారెడ్డి జిల్లాలో పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. జిల్లాలో 122 పరీక్ష



కేంద్రాలు, 22 వేల 423 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ విద్యార్థులకు కల్పించిన సదుపాయాలు పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి అక్రమాల అవకతవకలకు తావు లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలలో నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూ డాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు మరోసారి కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మిగతా 2లో..

# ట్రైనీ కలెక్టర్‌కు ఘన సత్కారం

**నారాయణపేట జిల్లా బ్యూరో( జనం సాక్షి)**

నారాయణపేట జిల్లా కు గతేడాది ఏప్రిల్ లో శిక్షణ కోసం వచ్చి తిరిగి వెళ్తున్న ట్రైనీ కలెక్టర్ గరిమా నరులకు శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు ఘనంగా వీడ్కోలు పలికి పూల మాల, పుష్ప గుచ్చాలతో ఘనంగా సత్కరించారు.జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బేన్ షాలోమ్, సంచిత్ గ్యాంగ్వర్, ఆర్డీఓ



రామచంద్ర నాయక్ తో పాటు పలువురు జిల్లా అధికారులు ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల తో విధి నిర్వహణలో తమకున్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. శిక్షణాకాలంలో గరిమా నరుల చూపిన నిబద్ధత, చిత్తశుద్ధిని అదనపు కలెక్టర్లు కొనియాడారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. ఐఏఎస్‌లో ఆలిండియా స్థాయిలో 39వ ర్యాంకు సాధించిన గరిమా నరుల శిక్షణ కోసం జిల్లాకు రావడం లక్కీ అని వ్యాఖ్యానించారు. ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల మాట్లాడుతూ శిక్షణ కాలంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనకు ఎన్నో విషయాల్లో సలహాలు, సూచనలు ఇచ్చి ప్రోత్సహించడం జీవితంలో మరిచి పోలేనని చెప్పారు. కలెక్టరేట్ ఏవో జయసుధ, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి ,డిప్యూటీ సీఈవో జ్యోతి, డిటీలు అఖిల ప్రసన్న, రాణీ దేవి, డిఆర్డిఓ మొగులప్ప, డిపిఓ కృష్ణ, తదితరులు ఉన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఎదగాలి

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

2లో..



# భిన్నరుచుల సమ్మేళనంతో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**సంప్రదాయ వంటకాలే ఆరోగ్యదాయకం - శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు**

**బిజినపల్లి మార్చ్ 21 (జనం సాక్షి)**

మండలంలోని పాలెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల విభాగం ఆధ్వర్యంలో భిన్నరుచుల సమ్మేళనంతో కూడిన ఫుడ్ ఫెస్టివల్ 2025ను నిర్వహించారు. విద్యార్థినులే స్వయంగా రకరకాల వంటలతోపాటు చిరుతిళ్లను తయారు చేసి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఫెస్టివల్‌లో తెలంగాణ వంటకాలైన పులిహోరా,కొబ్బరి లడ్డు, రవ్వలడ్డూ, సున్నుండలు, జొన్నరొట్టెలు, జొన్న పరోట, మునగ కాయపప్పు వంటి సంప్రదాయ వంటకాలతో పాటు కాకినాడ మడత కాజా, మటన్, వెజ్ బిర్యానీ, ఉగాది పచ్చడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ప్రస్తుత



కాలంలో విచ్చలవిడిగా కళ్లకు ఆకట్టుకునే, నోటికి రుచిని అందించే విధంగా ఉండే రంగురంగుల ఆహార పదార్థాలు ఆరోగ్యానికి హానిచేస్తాయంటూ ఏ రకమైన ఆహార పదార్థాలను తింటే శరీరంలోని ఏ అవయవానికి ఉపయోగపడుతుందో విద్యార్థినులు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సంప్రదాయ వంటకాలే ఆరోగ్యదాయకం అన్నారు. విద్యార్థినులు చదువుతోపాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను ఆహారపదార్థాల ప్రాధాన్యత



గురించి తెలియజేయడానికి ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ ఎంతగానో దోహదపడతాయ న్నారు. ఈ ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థినులు తయారు చేసిన వివిధ రకాల వంటకాలను ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం ఫుడ్ ఫెస్టివల్ రుచులను ఆరగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, లైబ్రేరియన్ వర్కాల శ్రీనివాస్, అధ్యాపక బృందం డాక్టర్ సుష్మ, డాక్టర్



నాగరాజు,శివ, డాక్టర్ రాధా కుమారి, డాక్టర్ నాగలింగం,డాక్టర్ స్వప్న, వెంకటయ్య, రమేష్ , యాదగిరి, మహేశ్వర్ జి,మనోజ్ కుమార్, ప్రకాష్ బాబు, ప్రవలిత,రమ్య,సీనియర్ అసిస్టెంట్ కవిత,అధ్యాపకేతర బృందం అక్బర్,కురుమయ్య, బాలస్వామి, నాగేష్ తదితరులు ఉన్నారు.

# ఓటర్ జాబితా నవీకరణకు సహకరించాలి : కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 21 (జనం సాక్షి) (జనం సాక్షి):**
ఫారం 7 కు 169 రాగా 141 విచారణ జరిగిందని 8 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. చిరునామా మార్పుకు 1529 దరకాస్తులు వచ్చాయని వాటిలో 1359 విచారణ పూర్తి కాగా 71 పెండింగ్ ఉన్నాయన్నారు. మిగతావి తిరస్కరణకు గురయ్యాయని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షా లోమ్ తెలిపారు. అలాగే మక్తల్ నియోజ కవర్గంలో ఫారం 6 ద్వారా 1690 దరఖాస్తులు వచ్చా యని వాటిలో ఇప్పటి వరకు 1269విచారణ పూర్తి కాగా 147 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. ఫారం7 ద్వారా 332 దరఖాస్తులు రాగా,233 విచా రణ పూర్తికాగా, 26 పెండింగ్‌లో ఉన్నాయని, అలాగే చిరు నామా మార్పు కోసం 1908 దరఖాస్తులు రాగా, 1625 విచారణ పూర్తికాగా, 156 పెండింగ్‌లో ఉన్నాయని, మిగతావి తిరస్కరణకు గురయ్యాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామచంద్రనాయక్, డిటీ బాల్ రాజ్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అఖిల ప్రసన్న, రాణి దేవి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సుదర్శన్ రెడ్డి, పోషల్ వినోద్, సలీం, వెంకట్రామారెడ్డి, అశోక్, అజయ్, వెంకటేశ్, తాహిర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఎదగాలి

**వనపర్తి,మార్చి21(జనంసాక్షి):**ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే వరకు వేచి చూడకుండా, యువత తమకు నచ్చిన ఉపాధి రంగాన్ని ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. వనపర్తి కొత్త బస్టాండు సమీపంలో దావాజిపల్లికి చెందిన సుమిత్ర,శ్రీశైలం నాయుడు దంపతులు ఏర్పాటు చేసుకున్న సంజన టీ, టిఫిన్ సెంటర్ ను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ప్రారంభించారు. స్వయం ఉపాధిని ఎంచుకున్న దంపతులను నిరంజన్ రెడ్డి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పలుస.రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,మాజీ కౌన్సిలర్ నందిమల్ల అశోక్,మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి,పెద్దముక్కుల రవి, విజయ్, చిన్నారెడ్డి, కావలి రవి, జోహేబ్ హుస్సేన్, స్టార్ రహీమ్, ఆరీఫ్, నీల స్వామి,రిటైర్డ్ ఆర్.టి.సి ఉద్యోగులు ఉన్నారు.

## ఉపకార వేతనాల హార్డ్ కాపీలను ఇవ్వండి

**- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రమేష్**

**గద్వాల నడిగడ్డ, మార్చి 21 జనం సాక్షి:**
జోగులాంబ గద్వాల జిల్లాలోని కళాశాల ప్రిన్సిపాల్‌లు కళాశాల ఉపకార వేతనాలు హార్డ్ కాపీలు ఈ నెల 22 మధ్యాహ్నము 3 గంటల లోగా జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి కార్యలయము జోగులాంబ గద్వాలకి తప్పని సరిగా సమర్పించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## నంద కుమార్‌కు ఎమ్మెల్యే సన్మానం

**మల్దకల్ మార్చి 21(జనంసాక్షి)**
మల్దకల్ మండల కేంద్రానికి చెందిన దామ వెంకటేశ్వర్లు,పద్మావతిల కుమారుడు దామ నందకుమార్ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 2,3,4 లలో అర్హత సాధించి ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. శుక్రవారం నాడు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గద్దం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్ కుమార్,మాజీ సర్పంచ్ యాకోబు, నాయకులు అజయ్ వెంకటన్న,లక్ష్మన్న, నర్సింహులు,మాజీ సర్పంచ్ నరేందర్,మధు,ప్రభాకర్,తిమ్మరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా 'పది' పరీక్షలు ప్రారంభం

**బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ**



10వ తరగతి పరీక్షల నేపథ్యంలో సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, కరుణా హై స్కూల్, సాహితీ హై స్కూల్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సందర్శించి అక్కడి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రం వద్ద ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లైతే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు.

**పది పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ**



**వనపర్తి క్రైమ్, మార్చి 21 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలు సరస్వతి శిశు మందిర్ స్కూల్, హరిజనవాడ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రం నందు పరీక్షలు జరుగుతున్న సరళిని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు.బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద బిఎన్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలోని 36 పరీక్ష కేంద్రాలలో 6853 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు, ఈ పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు .పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహిం చడం జరుగుతుందన్నారు. వనపర్తి సిఐ, కృష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**మొదటి రోజు ప్రశాంతంగా కొనసాగాయి..**



**చారకొండ, మార్చి 21 ( జనంసాక్షి)**
చారకొండ మండల కేంద్రంలోని పదోవ తరగతి పరీక్షలు ప్రారంభమై ప్రశాంతంగా కొనసాగాయి. చారకొండ పరీక్షల నిర్వహణకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్ ఏర్పాటు చేసినట్లు ఎగ్జామ్ చీఫ్ సూపరిండెట్ కే. శ్రీనివాసులు తెలిపారు. 177 మంది విద్యార్థులకు గాను 117 విద్యార్థులు హాజరైనట్లు చీఫ్ సూపర్డెంట్ కే శ్రీనివాసులు తెలిపారు. బందోబస్తు ఏర్పాటు చేసినట్టు ఎస్సై శంషుద్దీన్ పేర్కొన్నారు.

**చారకొండలో మొదటి రోజు పది పరీక్ష ప్రశాంతం**



**చారకొండ, మార్చి 21 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో శుక్రవారం మొదటి రోజు పది పరీక్ష ప్రశాంతగా ఎంఈవో ఝాన్సీరాణి తెలిపారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ 177 మంది విద్యార్థులకు గాను మొత్తం విర్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరిండెంట్ శ్రీనివాసులు, డిపార్ట్ మెంటల్ అధికారి మురళీధర్ రెడ్డి ఉన్నారు. ఎలాంటి అవంచనీయ సం ఘటనలు జరుగకుండా ఎస్ఐ శంషోద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలి : డీఈవో**



**చిన్నశంకరంపేట: మార్చి 21( జనం సాక్షి)**
చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రంను డీఈవో రాధాకిషన్ పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 68 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాలలో 10338 మంది విద్యార్థులు పరీక్ష రానున్నారని, తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఆయన అన్నారు.

**పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం**

**రేవల్లి మార్చి 21 జనం సాక్షి**
రేవల్లి మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిసినట్లు మండల విద్యాధికారి బాల్ రెడ్డి తెలిపారు. మండలంలో మొత్తం 197 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు రేవల్లి మండల విద్యాధికారి బాల్ రెడ్డి తెలిపారు.

**పదవ తరగతి పరీక్షా విధానాన్ని ప్రత్యేకంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.**



**గద్వాల నడిగడ్డ, మార్చి 21 (జనం సాక్షి):**
జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గద్వాలలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర పాఠశాల పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి తొలి రోజు పరీక్షలకు మొత్తం 7,597 మంది విద్యార్థులు నమోదు కాగా, వీరిలో 7,565 మంది హాజరై,99.58% హాజరు శాతం నమోదయ్యిం దని, 32 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అంధ విద్యార్థుల పరీక్షా తీరును పరిశీలించి, వారికి అందించిన సహాయ రచయిత, మౌలిక వసతులను సమీక్షిస్తూ, అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించేం దుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు.

**10వ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాస**



**గద్వాల నడిగడ్డ, మార్చి 21 (జనం సాక్షి):**
నేటి నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్బంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు శుక్రవారం జిల్లా కేంద్రం లోని పరీక్షలు జరుగుతున్న విశ్వేశ్వరయ్య మెమోరియల్ హైస్కూల్ , ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కేంద్రాలను సందర్శించి పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా ఏలాంటి లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం అని, పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించాలి అని పోలీసు అధికారులను ఆదేశించారు. ఎస్పి వెంట డి.ఎస్పి వై. మోగిల య్య , పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ ఉన్నారు.

**ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు ప్రారంభం**

**పాపన్నపేట,మార్చి 21(జనంసాక్షి):**
మండల వ్యాప్తంగా పదో తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఆరు కేంద్రాలలో తొలి రోజు తెలుగు పరీక్షను 515 మంది విద్యార్థులు రాశారు.విద్యార్థులను తనిఖీ చేసి పరీక్ష కేంద్రం లోకి అనుమతించారు.మొత్తంగా ఈ పరీక్షకు శత శాతం హాజరు నమోదైంది.పోలీస్ సిబ్బంది బందోబస్తూ నిర్వహించారు.



# ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

**- తెలంగాణ రైతు రక్షణ సమితి**



**శివ్వంపేట మార్చి 21 జనంసాక్షి:** తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యు లు శివ్వంపేట మండల పరిధిలోని పాంబండ, ఉసిరికపల్లి, శంకర్ తండాలలో రైతులు సాగు చేసి మధ్యలోనే ఎండిపోయిన వరి పంటలను శు క్రవారం వారు పరిశీలించారు. ఇందులో రైతులు ఏర్పుల బాషయ్య, నాగన్న, మల్లేష్, ఏ. నరసింహులు, అక్కమొల్ల కుమార్ యాదవ్, నాగనోళ్ల చిన్న మల్లేష్, నాగనోళ్ల ఆంజనేయులు, అదేవిధంగా ఉసిరికపల్లి శంకర్ తండా లో శంకర్ నాయక్, పూల్ సింగ్ నాయక్, ఈరా నాయక్ అనే రైతులకు సంబంధించిన 60 ఎకరాల వరకు పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తూ తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు అక్క మొల్ల మైసయ్య యాదవ్, అంతంగారి వెంకటేశం, మామిడి నర సింహారెడ్డిలు మాట్లాడుతూ లక్షలాది రూపాయలు అప్పులు చేసి వ్యవసాయ మీదనే ఆధారపడి పంటలు సాగు చేస్తే, అవి చేతికి అందక ముందే ఎండిపోవడం బాధాకరమన్నా రు. ఎండిపోయిన పంటల వివరాలను ప్రభుత్వం అధికారుల ద్వారా సర్వే జరిపి రైతందానికి ఆర్థిక సాయం అందజే యాలన్నారు. ఒక ఎకరాకు 30 వేల పెట్టుబడి పెట్టి చేతికి రాకముందే పంట ఎండిపోవడంతో రైతులు బిక్కుబిక్కుమని ఏడుస్తున్నారన్నారు. ఎకరానికి 30 వేల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సైబర్ నేరగాల కొత్త తరహా మోసం

**- మున్సిపల్ కమిషనర్ ఉమా**



**సదాశివపేట మార్చి 21(జనం సాక్షి)** సైబర్ నేరగాల కొత్త తరహా మోసాలను పాల్పడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఉమా అన్నారు. శుక్రవారం వారు మాట్లాడారు. ఒకప్పుడు సైబర్ నేరగాళ్లు చరవాణి నంబర్‌కు సమాచారం ఇచ్చి ఓటిపి ద్వారా బ్యాంకు ఖాతాల్లో నగదు కొల్లగొట్టేవారు. రాను రాను వారి మోసాలను ప్రజలు గుర్తించడంతో కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా సదాశివపేట పట్టణంలో సైబర్ నేరగాళ్లు మున్సిపల్ కమిషనర్ పేరిట పలువురికి ఫోన్లు చేసి మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని, నల్ల కనెక్షన్ బిల్లు చెల్లించాలని, లేనియెడల ఫైన్ వేయాల్సి వస్తుందని తాము పంపించిన ఫోన్ నెంబర్ కు(917989272438) ఫోన్ పే ,గూగుల్ పే చేయాలని వస్తున్న వదంతులను ఎవరు నమ్మవద్దని, పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ సూచించారు.

## విద్యార్థులకు అండగా బీఆర్ఆర్ ఫౌండేషన్



**కొమురవెల్లి మార్చి 21, జనం సాక్షి** విద్యార్థులకు బీఆర్ఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. మండలంలోని గురు వన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యా ర్థులకు పరీక్ష కేంద్రానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇటీవల గ్రామానికి వచ్చిన బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డికి గ్రామానికి చెందిన నాయకులు విద్యార్థుల రవాణా సమస్యను తెలపడంతో స్పందించిన రాజేందర్ రెడ్డి విద్యార్థులకు పరీక్ష కేంద్రానికి వెళ్లేందుకు తన సొంత ఖర్చులతో రెండు ఆటోలను పెట్టి రవాణా సౌకర్యం కల్పించాడు. కొమురవెల్లి మండలంతో పాటు గురువన్నపేట గ్రామానికి అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్న బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డిని పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

## సింగీతంలో బీరప్ప స్వామి జాతర



**రాయికోడు, మార్చి 21, (జనం సాక్షి)** మండల పరిధిలోని సింగీతం గ్రామంలో శుక్రవారం నుండి బీరప్ప స్వామి జాతర మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గ్రామ గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఈనె 21నుండి 26 వరకు ఈ మహోత్సవాలు కొనసాగుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గొల్ల కురుమ సంఘం సభ్యులు తెలిపారు. 21న మంద పోచమ్మ తల్లికి మయిలలు తీయుట, 22న గంగకు పోవుట,గుడి వద్దకు లింగాలు తీసుకువచుట, 23న ఉదయం 9 గంటలకు బియ్యం సన్నించుట, అదేరోజు మధ్యాహ్నం రెండు గంటలకు గ్రామం నుండి దేవాలయం వరకు బోనాల ఊరేగింపు, అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 24న శ్రీ బీరప్ప స్వామి కామరతి దేవిలా కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమ ఉంటుందన్నారు. 25న ఉదయం 9 గంటలకు దేవునికి పాలు పొంగించుట, అదే రోజు మధ్యాహ్నం నాగవెల్లి మరియు వేషధారణలతో కథ చెప్పడం కార్యక్రమం ఉంటుందన్నారు. 26న బుధవారం రోజు దేవాలయం నుండి గ్రామంలోకి బోనాలు తీసుకురావటం అదే రోజు కడపలు కడుగుట కార్యక్ర మం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఆశాల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



**- సిఐటియు జిల్లా నాయకులు రమేష్ గౌడ్**

**మునిపల్లి మార్చి 21(జనం సాక్షి)** ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిఐటియు జిల్లా నాయకులు రమేష్ గౌడ్ అన్నారు. శు క్రవారం మునిపల్లి మండలంలోని తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ నాయకులతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవికుమార్‌కు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేశారన్నారు. సమ్మె సందర్భంగా 09-10-2023న హైదరాబాద్, కమీషనర్ ఆఫీస్ ముందు వేలాది మంది ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహించారని. ధర్నా సందర్భంగా ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆశా. యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి కొన్ని నిర్దిష్టమై న హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ఆశలకు రూ.18 వెలు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని, పిఎఫ్,ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత కల్పించాలని, ఏఎన్ ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు, ఏఎస్ఐ ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని వెయిటేజీ మార్కులు వెంటనే నిర్ణయించాలని అన్నారు. గత 15 రోజుల సమ్మె హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హాసులు, ఫిబ్రవరి 9న జూలై 30న డిసెంబర్ 10న ఆరోగ్య శాఖ కమీషనర్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వు లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు సునీత, రోషమ్మ, సంగీత, అనిత, అనూష, శిరీష ,సునీత, మంజుల, పద్మ, నిర్మల,

## ఎల్లమ్మ తల్లి నాటక ప్రదర్శనకు స్పందన

◆ కన్నుల పండుగగా రేణుక ఎల్లమ్మదేవి కళ్యాణోత్సవం



**రాయికోడు, మార్చి 21, (జనం సాక్షి)** మండల పరిధిలోని రాయికోడ్ చౌరస్తా(చిమ్నాపూర్) లో శ్రీ రేణుక ఎల్లమ్మ మాత నాటకం రెండవ భాగాన్ని గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ నాటకంలో భాగంగా శ్రీ శ్రీ పార్వతి దేవి పరమేశ్వరుల పుత్రిక ఆగు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి, జమదగ్నిల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిపించారు. రెండవ భాగం లోకూడా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈనెల 22న మూడవ భాగం, 24న నాలుగవ భాగం, 26న ఆయిదవ భాగం నాటకం నిర్వహించనునట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి నాటకం రోజు కూడా అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు శివకుమార్ పాటిల్, ఉప్పరి పండరి, వీరభద్ర దేవాలయ కమిటీ సభ్యులు ఉప్పర విట్టల్, పలువురు నాయకులు, నాటకమండలి సభ్యులు, చిన్నాపూర్ గ్రామ పెద్దలు, ఆయా గ్రామాల ప్రేక్షక భక్తులు తదితరులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మకు ప్రత్యేక పూజలు



**జడ్చర్ల, మార్చి 21 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట దాక్ (ఐబి) బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో శు క్రవారం పురస్కరించుకొని భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవతకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గోనెల నరేందర్ మహేశ్వరి దంపతులు, భక్తులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ప్రశ్నించే హక్కును హరిస్తారా..?

**- డీఎఫ్ సీఎస్ నేతల ధ్వజం**




**వనపర్తి,మార్చి21 (జనంసాక్షి):** తెలుగు ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనందుకు నిరసనగా డీఎఫ్ సీఎస్ రాష్ట్ర సంఘం నిర్వహిస్తున్న చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనకుండా పోలీసులు తమను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ పుట్ట బాలరాజు, ప్రమోటర్ ఉండేకోటి నాగేంద్రం వెల్లడించారు. చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న జిల్లా , జిల్లాలో అన్ని మండలాల ముఖ్య నాయకులను అర్ధరాత్రి వారి, వారి ఇళ్లల్లో అరెస్టు చేసి స్టేషన్ కు తీసుకెళ్లి వదిలివేయటం జరిగిందని అన్నారు. 2023 అసెంబ్లీ ఎలక్షన్లో భాగంగా కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభల్లో కాంగ్రెస్ పార్టీ తెలుగు ముదిరాజ్ మత్స్యకారులను బీసీ డీ జబితా నుంచి మార్చి ఏలో చేరుస్తామని హామీ ఇచ్చారని,మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తామని చెప్పారని గుర్తు చేశారు. ఎన్ని అరెస్టులు చేసిన తెలుగు ముదిరాజ్ మత్స్యకారులకు ఇచ్చిన హామీలు అమలై న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని తెలిపారు.

## ఉస్మానియాలో ఆంక్షలు ఎత్తివేయాలి

**- బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ**



**నాగర్ కర్నూల్, మార్చి 21(జనంసాక్షి):** ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఆంక్షలు ఎత్తివేయాలని బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్‌లో శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి, ప్రజా పోరాటాలకు ఉస్మానియా కేంద్రంగా విశ్వ విద్యాలయంలో విద్యార్థి హక్కుల కోసం కాకుండా క్యాంపస్ వెలుపల జరిగే పోరాటాలకు వెన్నుదన్నుగా ఉస్మానియా నిలుస్తుందని అన్నారు. తక్షణమే ఈ సర్క్యులర్ ను వెనక్కి తీసుకోవాలని అన్నారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో బి ఎస్ ఎఫ్. జిల్లా అధ్యక్షుడు సాయిబాబు, అభిషేక్, చందు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం : సిపిఎం



**జడ్చర్ల, మార్చి 21 (జనం సాక్షి):** వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారం పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరి నెలకొద్దని సిపిఎం మండల కార్యదర్శి పి. జగన్ అన్నారు. శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నాగసాలలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. సర్వే సందర్భంగా తెలిసిన సమస్యలపై జగన్ మాట్లాడుతూ నాగసాల గ్రామం మున్సిపల్ వార్డుగా మారి 4 సంవత్సరాలు గడుస్తున్న వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం కాలేదని, సమస్యల పరిష్కారం కోసం ఎన్నో దఫాలుగా మున్సిపల్ అధికారులకు విన్నవించిన నేటికీ పరిష్కారం కాలేదన్నారు. వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, అధికారులు స్పందించి వార్డుల్లో నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే వార్డులో ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు బి జయ రాములు, వి శ్యాంసుందర్, పి నర్సింలు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించండి



**ఖిల్లా ఘనపురం ,21, మార్చి (జనం సాక్షి) :**
ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పారిశుధ్య కార్మికులుగా పంచేస్తున్న వారికి పెండింగ్‌లో ఉన్న ఐదు నెల వేతనాలు వెంటనే చెల్లించాలని అక్బారీ వెంకటేష్ కోరారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ వెంకట చారీని వారి కార్యాలయంలో కార్మికులు అందరు కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం అక్బారీ వెంకటేష్ మాట్లాడుతూ గత ఐదు నెలలుగా నెలవారి జీతాలు లేక కుటుంబ పోషణ భారంగా మారింది అన్నారు. అధికారులు వేతనాలు వెంటనే వచ్చేలా చూడాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వెంకటేష్, శేఖర్, నాగన్న, శ్రీనివాసులు,రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిద్దప్ప వరకవి వర్ధంతి వేడుకలు



**కోహెడ మార్చి 21:( జనం సాక్షి):**
మండలం లోని గుండారెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం సిద్దప్ప వరకవి వర్ధంతి వేడుకలు ప్రముఖ గోల్కొండ కవి, తెలంగాణ తొలి సమాజ వేదాంత కవి సిద్దప్ప వరకవి 41 వ వర్ధంతి వేడుకలు తన స్వగ్రామం గుండారెడ్డిపల్లిలో ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన తన భక్తులు స్వగ్రామంలోని ఆశ్రమంలో గల సమాధి వద్ద పూజలు నిర్వహించి, పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సిద్దప్ప వరకవి రాసిన తత్వాలు,పద్యాలను పాడి స్మరించుకున్నారు. స్వగ్రామం గుండా రెడ్డిపల్లి లోనే కాకుండా నిజామాబాదు జిల్లా భిక్నూరులోని ఆశ్రమంలో కూడా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దప్ప వరకవి కుమారుడు అనంతవరం మాణిక్య లింగం వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి కొండంత అండ

- మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరు సుధాకర్ రెడ్డి
- మండల వ్యాప్తంగా రూ. 7 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**మునిపల్లి మార్చి 21 (జనం సాక్షి)**
వివిధ కారణాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని రాయకోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మునిపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా వారికి రూ. 7లక్షల



15 వెల చెక్కులను రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుంది అన్నారు. మంత్రి దామోదర రాజనరసింహ సహాయ సహకారంతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు త్వరగా సీఎం రిలీఫ్ ఫండ్ అందించడానికి కృషి చేస్తున్నారన్నారు. శు క్రవారం ఎంపీడీవో కార్యాలయంలో మునిపల్లి మండలంలోని పెద్ద గోపులారం గొర్రెగట్ ఇబ్రహీంపూర్ మునిపల్లి పెద్ద చెల్మెద, చీలపల్లి హైద్లాపూర్ బోడపల్లి మక్త క్యాసారం తాటిపల్లి గార్లపల్లి ఖమ్మం పల్లి చెందినవారికి మంజూరు అయినా 18 మందికి రూ.7 లక్షల పదిహేను వేల ఎల్ ఓ సి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిల్లోడి సతీష్ కుమార్, సీనియర్ నాయకులు న్యాలకంటి వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం



- సీడీసీ చైర్మన్ గడీల రామ్ రెడ్డి

**సదాశివపేట మార్చి 21(జనం సాక్షి)**
గ్రామాల అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధి నాగ్సన్ పల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్ నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సిడిసి చైర్మన్ గడీల రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని అన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, తెలంగాణ రాష్ట్ర మౌలికల సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిల సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చాట్ల సిద్దన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,నాయకులు ఆశి రెడ్డి, చింటూ గౌడ్, చంద్రశేఖర్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిందలుమాని నిజాలు మాట్లాడండి

- వనపర్తి జిల్లాను సాధించిన ఘనత మాజీ మంత్రిదే
- బీఆర్ఎస్ నేత జోహెబ్ హుసేన్

**వనపర్తి, మార్చి01 (జనంసాక్షి):**
మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిపై పసలేని నిందలు, ఆరోపణలు చేయడం మానుకొని, నిజాలు మాట్లాడడం నేర్చుకోవాలని బీఆర్ఎస్



మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షుడు జోహెబ్ హుసేన్ కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మెప్పించి వనపర్తి జిల్లాను సాధించిన ఘనత మాజీ మంత్రిదని, పసివాడిని అడిగినా ఈ విషయాన్ని చెబుతారని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఐదేళ్ళకోసం ఎమ్మెల్యేగా గెలిపిస్తే, ఐదు తరాలకు సరిపోయే అభివృద్ధి పనులను సాధించారని కొనియాడారు. చెరుకాని విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. జిల్లాకు మెడికల్ కళాశాల, జేఎన్టీయూ, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, మత్స్యకళాశాల, మహిళా వ్యవసాయ డిగ్రీ కళాశాల తెచ్చి వనపర్తిని విద్యా పర్తిగా తీర్చిదిద్దిన మహా నాయకుడు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డియని జోహెబ్ హుసేన్ వెల్లడించారు.

## భారత్ ఆరిఫ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 21 (జనం సాక్షి):**
మెదక్ పట్టణానికి చెందిన ముస్లిం మత పెద్దలు భారత్ ఆరిఫ్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల సర్జరీ చేయించుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి శుక్రవారం భారత్ ఆరిఫ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య క్షేమా లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు సోహెల్ జన్మదినం సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. వీరి వెంట మెదక్ మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అకిరెడ్డి.కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, తాజా మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్, జయరాజ్, కో కన్వీనర్లు కృష్ణ గౌడ్, లింగారెడ్డి జుబేర్ అహ్మద్, నాయకులు సలాం,సాదిక్, గౌస్ ఖురేషి,ఫాజిల్, ఫరూక్, హజ్దర్ అలీ, ఇస్మాయిల్, మధు, పెరక కిషన్,కిరణ్,రంజిత్, తదితరులు ఉన్నారు.

## బిజెపి అధ్యక్షులు రాజేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు



**ఉర్కొండ, మార్చి 21 (జనం సాక్షి)**
ఊరుకొండ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కటికం రాజేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో బిజెపి నాయకుల కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో బిజెపి నాయకులు కార్యకర్తలు రాజేందర్ గౌడ్ ను గజమా లతో సత్కరించి కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి పరశురాం, రాములు, మల్లేశ్,బిజెపి సీనియర్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఎక్సీడ్ స్కూల్ యజమానిపై బగ్గుమన్న మైనార్టీలు

**అచ్చంపేట, మార్చి 21 (జనం సాక్షి)**
అచ్చంపేటలో మైనార్టీలు సమావేశమై ఫిబ్రవరి 16వ తారీఖున న్యూ ఎక్సీడ్ స్కూల్ పై జరిగిన దొంగతనం ఘటనలో చంద్ర మోహన్ అనే వ్యక్తి మైనార్టీలపై అవాకులు చవాకులు పేలడం మైనార్టీ వర్గాన్ని దూషించడం ఇద్దరు మైనార్టీ యువకులను అవమానించి పోలీసులకు అప్ప జెప్పి వారిని ఇబ్బందులకు గురిచేసిన చంద్రమోహన్‌ను విడిచి పెట్టేది లేదని కులమతాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుతున్నటువంటి నిన్ను తరిమి కొడతామని ఘాటుగా మైనారిటీ నాయకులు హెచ్చరించారు.



# పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు



**- మండల మాజీ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్**

**- అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యుటర్ ఆత్మ రాములుకు ఘనసన్మానం**

**నంగునూరు మార్చి 21 జనం సాక్షి**

కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, ఏ పదవి ఎవరికి ఇవ్వాలో అధిష్టానానికి తెలుసని కాంగ్రెస్ పార్టీ నంగునూరు మండల మాజీ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ అన్నారు. శుక్రవారం నాడు జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నూతనంగా నియమితులైన సాదుల ఆత్మ రాములును కాంగ్రెస్ పార్టీ తరుపున మండల మాజీ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా మండల మాజీ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ ఆత్మ రాములు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్ ఎస్ య ఐ , యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలో పని చేశారని గుర్తుచేశారు. న్యాయవాద వృత్తిని విజయవంతంగా కొనసాగిస్తూ, కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయపరమైన సలహాలు ఇచ్చారని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులపై తన వాదనలు వినిపించి, పార్టీ కార్యకర్తలకు ధైర్యాన్నిచ్చారన్నారు. ఆత్మ రాములు సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించిందని తెలిపారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు వస్తుందన్నదానికి ఇదే నిదర్శనమన్నారు. త్వరలోనే అధిష్టానం అన్ని నామినేటెడ్ పదవులు ఇస్తుందని, కష్టపడ్డ ప్రతి కార్యకర్త గుర్తింపు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. పార్టీ నాయకులు బోజు రాములు, పోల్ రెడ్డి నగేష్, నవీన్, అభిరామ్, లడ్డు, మహేందర్, శ్రీధర్, బొజ్జ గోపి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



**మల్దకల్ మార్చి 21(జనంసాక్షి)**

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీ ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అమృత్ కుమార్ సభాధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ ఆర్,సవారమ్మ గోవిందు,గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బంటు ప్రవీణ్ కుమార్, సభ్యులు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డు మెంబర్ ఆర్.బాలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.రాజశేఖర్,అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడు బంటు ప్రవీణ్, ఉపాధ్యక్షులు కె.వెంకటన్న, ప్రధాన కార్యదర్శి కె.శ్రీను,కోశాధికారి బడి ముం దర అవినాష్,కార్యదర్శి ఆర్.రంజిత్ కుమార్,సలహాదారులు ఆర్.పెద్ద కర్రెప్ప, తొక్కు చిన్నయ్య, కొండపాగు ఏసేపు,బొస్క రాజు,కమిటీ సభ్యులు దొడ్ల మల్దకల్,నరసింహులు పాల్గొన్నారు.

## 26న తై బజార్, పశువుల సంత వేలం

**మక్తల్, మార్చి 21 (జనంసాక్షి) :** ఈ నెల 26న మున్సిపల్ కార్యాలయంలో 2025-26 సంవత్సరానికి గాను పశువుల సంత, తై బజార్ వేలం నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశు వుల సంత వేలం డిపాజిట్ 2 లక్షలు, తై బజార్ కు 2 లక్షల 50 వేలు ఉంటుందని తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ఏదైనా జాతీయ బ్యాంకులో కమిషనర్ మఖ్తల్ మున్సిపాలిటీ పేరుమీద డిడి తీసి ఈనెల 25వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు మున్సిపల్ కార్యాలయం లో సమర్పించాలని కమిషనర్ సూచించారు.

# ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి

**– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు**



**బిజినేపల్లి మార్చ్ 21 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు అన్నారు శుక్రవారం మండల పరిధిలోని బోయాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 10 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలం పాటు రాష్ట్రాన్ని పాలించి గ్రామాల అభివృద్ధికి నోచుకోలేదని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంకటస్వామి, సేవాదళ్ మండల అధ్యక్షులు, బోయపూర్ గ్రామ అధ్యక్షులు దాసర్ల సైదులు, కే తిరుపతయ్య, మిద్దె మల్లేష్, ఆనందం, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**– టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి**



**నంగునూరు మార్చి21 జనం సాక్షి**

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి తెలిపారు. మండలంలోని బద్దిపడగ గ్రామంలో రూ. 15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం నాడు టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట శంకర్‌తో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ మంజూరు చేయించిన నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, రాగుల కనకయ్య, చేర్యాల బాలయ్య, నీల రమేష్, డబ్బెట మహేష్, రేణుక, తారవ్వ, మణవ్వ పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్‌లకు అవగాహన సదస్సు

**వనపర్తి, మార్చి21 (జనంసాక్షి) :**

వనపర్తి జిల్లా డీఎంహెచ్ఓ శ్రీనివాసులు ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ప్రైవేట్ డయాగ్న స్టిక్స్ సెంటర్ ల్యాబ్ టెక్నీషియన్ లకు జిల్లా మాస్ మీడియా అధికారులు శుక్రవారం అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధికారులు డాక్టర్ జోషి, డాక్టర్ మంజుల, నర్సింగ్ రావు, యశోద, ఈ సమావేశానికి జిల్లా ప్రైవేట్ డయాగ్నొస్టిక్ సెంటర్ అసోసియేషన్ సభ్యులు మిస్బాహుద్దీన్ , అక్కల తిలకేశ్వర్ గౌడ్, శ్రీకర్ రెడ్డి, శ్యామ్, శివ, భాస్కర్, మధు, బాబ్జీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## చెక్ డ్యాం నిర్మాణ పనుల ఆకస్మిక తనిఖీ



**బిజినేపల్లి మార్చ్ 21 (జనం సాక్షి):**

మండలంలోని గంగారం ఫారెస్టో ఆటవీ జంతువుల దాహార్తి – తీర్చేందుకు మర్రిగుట్ట సమీపంలో నిర్మిస్తున్న చెక్డ్యాంను నాగర్కర్నూల్ ఎఫ్ఆర్వో దేవరాజు శుక్రవారం ఆకస్మీక తనిఖీ చేశారు. చెక్ డ్యాం నిర్మాణానికి అవసరమైన మెటిరయల్ నాణ్యతగా ఉం డాలని ఆదేశించారు. అలాగే నిర్మాణం పనులు పూరై తే వాటర్ క్యూరింగ్ చేపట్టాలన్నారు. పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సకాలంలో పనులు పూర్తి చేయించాలని గంగారం ఫారెస్ట్ సెక్షన్ అఫీసర్ చం టిని ఆదేశించారు.



## టెన్త్ విద్యార్థులకు ప్యాడ్, పన్నులు అందజేత

**చేర్యాల (జనంసాక్షి) మార్చి 21:** చేర్యాల మండల ఆకునూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులను బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాల బాలరాజు ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యి కన్నవారికి, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలి, ఒత్తిడిని జయించినవారే విజేతలు అవుతారని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు బోయిని హరిక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**- ఓయు విద్యార్థి నేత మ్యాకల్ భిమ్**



**కృష్ణ, మార్చి 21 (జనం సాక్షి):** అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అని ఓయుజేఏసి నాయకుడు మ్యాకల్ భిమ్ అన్నారు.అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదనీ స్పష్టం చేశారు. ఓయు ఐక్య విద్యార్థుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం ఉస్మానియ యూనివర్శిటీ లో రాస్తా రోకో నిర్వహించారు. అందులో భాగంగానే ఓయు విద్యార్థి నేత కృష్ణ మండలం కున్ని గ్రామానికి చెందిన భీమ్‌ను అరెస్టు చేసి కృష్ణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా భిమ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదనీ అన్నారు. బడ్జెట్ లో విద్యా రంగాన్ని ఎక్కువ నిధులు కేటాయించి అలాగే ఉస్మాని య యూనివర్శిటీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యమాల పురిటి గడ్డ అయిన ఉస్మానియ యూని వర్శిటీ ఉద్యమాలను నిషేధిస్తూ ఓయు వీసీ ప్రో, ఎం కుమార్ కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఓయూలో వాయిస్ అడిగితే తెలంగాణ ప్రజలకు ఆక్సిజన్ సరఫరాను నిలిపివేసినట్టే అన్నారు. ఉస్మానియ యూనివర్శిటీలో ఉద్యమాల పై నిషేధిస్తూ, విడుదల చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు.

## మొదటి రోజు ప్రశాంతంగా పదో తరగతి పరీక్ష



**నార్సింగి, మార్చ్ 21 (జనంసాక్షి) :** నార్సింగి మండల కేంద్రంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు తొలి రోజు శుక్రవారం పరీక్ష కేంద్రం వద్ద జిల్లా ఎస్పీ వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిద్దీన్ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్ష కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమల్లో ఉంటుందని పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల వరకు గుంపులుగా ఉండకూడదని ఎస్సై తెలిపారు. పరీక్షా సమయంలో మండల కేంద్రంలోని పరీక్ష కేంద్రంలో జరుగుతున్న పరీక్షా సరళిని స్థానిక తహశీల్దార్ షేక్ కరీం పరిశీలించారు. పరీక్షా సరళి, వసతుల కల్పనపై సంతృప్తిని వ్యక్తం చేశారు.

## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులతో అవగాహన

**మక్తల్, మార్చి 21 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలోని అక్షయ రెడ్డి టెక్నో ప్లే స్కూల్‌లో అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరగడం వలన జరిగే నష్టాలను గురించి వివరించారు. బట్టల దుకాణాలు, పెద్ద షాపులు, స్పిన్నింగ్ మిల్స్, షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు తగలబడిపోవడం తదితర వాటిని ఫైర్ ఇంజన్ తో నీళ్లు చల్లి ప్రమాదాలను నివారించామని ఫైర్ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది, అక్షయ రెడ్డి టెక్నో ప్లే స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## పిల్లల ప్రవర్తనను గమనిస్తుండాలి : సీఐ

**చేర్యాల (జనంసాక్షి) మార్చి 21:**
పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనిస్తుండాలని చేర్యాల సీఐ ఎల్. శ్రీను అన్నారు. శుక్రవారం నాడు సిద్ధిపేట జిల్లా గ్రామీణ అభివృద్ధి, మానవ అభివృద్ధి విభాగం స్త్రీ నిధి మండల సమైక్య ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం, సైబర్ ఆధారిత అక్రమ రవాణా తదితర అంశాలపై విసిఏ, వీసీలకు శ్రీనిధి యం ఎస్ కార్యాలయం చేర్యాలలో (సెర్ప్ ఆఫీస్ చేర్యాల) ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ శ్రీను హాజరై మాట్లాడారు. సోషల్ మీడియా, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, మీ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల్ ఏపిఎం వి. ప్రకాష్, సుజాత, యం ఎస్ ప్రెసిడెంట్, సిసిఎస్/ యం ఎస్ సిబ్బంది, విఓ ప్రెసిడెంట్, మరియు విసిఏఎస్ పాల్గొన్నారు.

## మత్స్యకారుల ముందస్తు అరెస్టు




**బిజినపల్లి మార్చ్ 21 (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మత్స్యకారుల సంక్షేమం కోసం నిధులు కేటాయించకపోవడంపై మత్స్యకారులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు ఈ సందర్భంగా శుక్రవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు అందులో భాగంగా బిజినపల్లి మండల మత్సకారులను బిజినపల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. వివిధ గ్రామాలకు చెందిన మత్సకార సంఘం ముఖ్య నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా మత్సకార నాయకులు మాట్లాడుతూ మత్సకారులను బీసీ డీ నుండి బీసీఏకు చేర్చాలని మత్సకార సంఘం నాయకులు తుమ్మలల్లోజి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్సకార సంఘం జిల్లా డైరెక్టర్ ముస్కూరి బంగారయ్య వివిధ గ్రామాల మత్సకార నాయకులు తదితరులున్నారు.

## ప్రమాదాల నివారణకు జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్ గుర్తింపు

**తూప్రాన్ మార్చి 21( జనం సాక్షి):**
మనోహరాబాద్ మండల పరిధిలో లోని జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడానికి బ్లాక్ స్పాట్ గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ సీసీ కెమెరాలు ముందస్తు హెచ్చరికలు ఏర్పాటు చేయడానికి రోడ్ సేఫ్టీ అధికారులకు తెలుపనున్నట్లు చెప్పారు. బంగారమ్మ టెంపుల్ యూటర్న్ వద్ద కూచారం జంక్షన్ వద్ద ఐటీసీ యూటర్న్ వద్ద దండుపల్లి జంక్షన్ వద్ద మనోహరాబాద్ యూటర్న్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నేషనల్ హైవే అథారిటీ పోలీస్ శాఖ తరపున చర్యలు తీసుకోవాలని సూచించినట్లు చెప్పారు. సిఐ తూప్రాన్ ఎస్ఐ మనోహరబాద్ ఏస్ఐ సుభాష్ గౌడ్ పరిశీలించి అక్కడ ఏర్పాటు చేయవలసిన వాటిని సూచించడం జరిగిందన్నారు. ప్రతి బ్లాక్ స్పాట్ వద్ద సీసీ కెమెరాలు రంబుల్ స్ట్రిప్స్ యూటర్న్ బోర్డ్స్ బ్లింకర్స్ ఏర్పాటు చేయవలసిందిగా అధికారులకు తెలుపమన్నారు . కూచారం జంక్షన్ వద్ద సర్వీస్ రోడ్డు కూడా వేయాలని కోరమని చెప్పారు.



# అంగన్వాడీల అభివృద్ధికి ఐటిసి వాష్-ఐ సంస్థ కృషి

**తూప్రాన్ మార్చి 21( జనం సాక్షి):**
అంగన్వాడీల అభివృద్ధికి కృషి చేస్తున్న ఐటిసి వాష్ ఐ సంస్థ చేసిన సేవలు మరవమని వారి నిర్మాణాత్మకమైన పనులు ఎప్పటికీ గుర్తుండి పోయాలే ఉంటాయని జిల్లా అభివృద్ధి అధికారి హైమావతి తెలిపారు. దండుపల్లి కేంద్రంలో జరిగిన అంగన్వాడీల భవిష్యత్తు అభివృద్ధి కార్యచరణ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఐటిసి వాష్-ఐ సంస్థ మనోహరాబాద్, తూప్రాన్ శివంపేట మండలాలలో చేపడుతున్న అంగన్వాడీల అభివృద్ధికి ఐటీసీ వాష్-ఐ సంస్థ చేపడుతున్న నిర్మాణాత్మక కట్టడాల చిరకాలం గుర్తుండిపోతాయన్నారు. మనోహరాబాద్




మండలంలోని ఎడబ్ల్యుసి మనోహరాబాద్ సెంటర్-1 లో పర్యటించి ఐటిసి వాష్-ఐ సంస్థ చేపడుతున్న పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఐటిసి వాష్-ఐ సంస్థ అంగన్వాడి పాఠశాల కేంద్రాలలో పరిశుభ్రత కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకరమని అన్నారు. ఎనోహరాబాద్, తూప్రాన్, శివంపేట మండలాలకు సంబంధించి అంగన్వాడీలలో గల సమస్యలు ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి ఐటిసి వాష్-ఐ సంస్థ వారు కృషి చేస్తున్నారని తెలిపారు. ఐటిసి వాష్-ఐ ప్రాజెక్ట్ ఆఫీసర్ బాలకృష్ణ మాట్లాడుతూ మాట్లాడారు. సమావేశంలో ఐటిసి వాష్-ఐ పిఓ బాలకృష్ణ , ఏపీఓ జనార్ధన్ , హైజిన్ ఎడ్యుకేటర్ మహేష్ , కమ్యూనిటీ మొబిలైజర్ మల్లేశం , వివిధ అంగన్వాడీలకి సంబంధించిన టీచర్లు పాల్గొన్నారు.

## పొలాలలోకి కాళేశ్వరం నీళ్లు

**- కేసీఆర్, హరీశ్ రావుల చిత్రపటాలకు పాలాభిషేకం**



**నంగునూరు మార్చి21 (జనంసాక్షి) :**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట గ్రామంలోని రైతుల పొలాలకు కాలువల ద్వారా కాళేశ్వరం నీరు పరవళ్ళు తొక్కుతోంది. దీంతో రైతుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. కాళేశ్వరం నీళ్ళు తమ పొలాల్లో పారుతుండడంతో, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు చిత్రపటాలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. రంగనాయక సాగర్ నుండి రాజగోపాల్ పేట పెద్ద చెరువు చేరే కాలువ నుంచి రైతుల పొలాలకు కాలువల ద్వారా నీరు సరఫరా అవుతోంది. రైతులు మాట్లాడుతూ సమైక్యాంధ్ర పాలనలో కరవును చూశామని, గత పదేళ్ల బీ ఆర్ ఎస్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కరవు తీరిందని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రాజెక్టుల నిర్వహణలో అవగాహన రాహిత్యం వల్ల ప్రజలు కరవును ఎదుర్కొంటున్నారని చెప్పారు. అయినా సిద్దిపేట నియోజకవర్గంలో కే సీ ఆర్ ఆశీర్వాదంతో హరీశ్ రావు కృషితో సాగునీరు అంది పంటలు సమృద్ధిగా పండుతున్నాయని కొనియాడారు. సిద్దిపేట నియోజకవర్గానికి హరీశ్ రావు లాంటి సమర్థవంతమైన నాయకుడు దొరకడం ఇక్కడి ప్రజల అదృష్టమని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంన్నర గడుస్తున్నా ఆరు గ్యారంటీలు ఇప్పటివరకు అమలు కాకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి కమల్ షరీఫ్, రంగు రాజు గౌడ్, పరమాండ్ల మల్లేశం, జాజాల చందు, కోనేటి పెద్ద సత్తయ్య, నీల నాగయ్య, లక్ష్మయ్య, ముంద్రాతి యాదగిరి, ఇజారుద్దీన్, పూస కనకయ్య, బిక్షపతి, మధు, తత్తరి నాగరాజు, మోహన్, నాగరాజు, బాలయ్య, మల్లేశం, పలువురు రైతులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**- భిక్షాటనతో నిరసన తెలిపిన పంచాయతీ కార్మికులు**

**నంగునూరు మార్చి 21 జనం సాక్షి**
పెండింగ్ వేతనాలు చెల్లించాలని పంచాయతీ కార్మికులు భిక్షాటనతో నిరసన తెలిపారు. సిద్దిపేట జిల్లా నంగునూరు గ్రామ పంచాయతీ వర్కర్ యూనియన్ సీఐటీయూ మండల కమిటీ శుక్రవారం సమావేశం నిర్వహించారు. సందర్భంగా పెండింగ్ వేతనాలపై చర్చించారు. బిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు నాలుగు నెలల నుంచి వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.లేనిచో ఈనెల 25న ఛలో హైదరాబాద్ కార్యక్ర



మంలో తమ రాష్ట్ర నాయకత్వం తీసుకునే నిర్ణయానికి అనుగుణంగా ఉద్యమి స్తామని, సమ్మె వేయడానికి వెనుకాడబోమని తెలిపారు. మండల కమిటీ అధ్యక్షులు దేవులపల్లి రాజమౌళి, ఉపాధ్యక్షుడు పిల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శి చిట్యాల కనకయ్య, ఉపాధ్యక్షురాలు జీడి కంటి కనకవ్వ, కార్యదర్శి బిళ్ళం బాలయ్య, అంకని పరుశరాములు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ అందజేత

**- ఆదుకున్న కల్వకుర్తి ఎస్సై మాధవ రెడ్డి**

**కల్వకుర్తి మార్చ్ 21(జనం సాక్షి)**
ఛాంపియన్షిప్స్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు స్థానిక ఎస్సై మాధవ రెడ్డి తాను స్పాన్సర్ చేసిన స్పోర్ట్స్ కిట్ బనియన్ షార్ట్)ను తన చేతుల మీదుగా క్రీడాకారులకు శుక్రవారం అందజేశారు. ఈనెల 23వ తారీఖున హైదరాబాద్ లోని ఔటర్ రింగ్ రోడ్ నందు గల కొల్లూరులోని గాడియం స్పోర్టోపియ స్కూల్ లో జరగబోయే తెలంగాణ స్టేట్ 100 మీ 400మీ. ఛాంపియన్షిప్స్ కొరకై ఈనెల 9వ తారీఖు నాడు కల్వకుర్తి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలోనిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్ ద్వారా 20 మంది అథ్లెట్లను రాష్ట్రస్థాయి 100, 400 మీటర్స్ ఛాంపియన్షిప్స్ పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు తెలిపారు. తెలంగాణ స్టేట్ 100మీ 400మీ. ఛాంపియన్షిప్స్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు స్థానిక ఎస్సై మాధవ రెడ్డి తాను స్పాన్సర్ చేసిన స్పోర్ట్స్ కిట్ బనియన్ షార్ట్)ను తన చేతుల మీదుగా



క్రీడాకారులకు అందజేశారు. అనంతరం ఎస్సై మాధవ రెడ్డి క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ..తెలంగాణ స్టేట్ 100 మీ 400 మీ. ఛాంపియన్షిప్ పోటీల్లో క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన చేసి పతకాలు సాధించడమే గాక జాతీయస్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీడీ ఎస్ .ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నవీన్ రెడ్డి, రాంరెడ్డి, పోచయ్య, జాఫర్ రవీందర్ వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతి, కోశాధికారి విజయ్ కుమార్ సంయుక్త కార్యదర్శులు పరశురాం, అంజయ్య, కొర్ర రాములు , సభ్యులు శివ కుమార్ ,శ్రీకాంత్, శేఖర్, హైమావతి,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి పట్టణం తిలక్ నగర్‌లో దొంగతనం

**కల్వకుర్తి మార్చ్ 21(జనం సాక్షి )**
కల్వకుర్తి పట్టణం తిలక్ నగర్‌లోని నివాసం ఉంటున్న శ్రీను ఇంట్లో 20వ తారీకు ఉదయం 10:30 గంటలకి బంధువుల పెళ్లికి వెళ్లారు. ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు, బీరువా తాళాలు పగలగొట్టబడి బీరువాలో ఉన్న మూడు తులాల బంగారు ఆభరణాలు, 40 తులాల వెండి ఆభరణాలు, కొంత నగదు గుర్తుతెలియని దొంగలు దొంగిలించినారని వారి ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి క్లూస్ టీం సహాయంతో దర్యాప్తును చేస్తున్నాము అని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.



# బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యం

**- మహాత్మ జ్యోతిరావు పూలే సంఘం**

**మక్తల్, మార్చి 21 (జనంసాక్షి)**
బహుజనుల రాజ్యాధికారమే మహాత్మ జ్యోతిరావు పూలే సంఘం లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణంలోని అతిథి గృహంలో మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సంఘం కార్యవర్గ సమావేశం మక్తల్ పట్టణ అధ్యక్షుడు గుంటి రఘు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వాకిటి ఆంజనేయులు, ఈసరి శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బహుజనులు జనాభాలో



సగమైనప్పటికీ ఐక్యత లోపం వల్ల రాజ్యాధికారాన్ని కోల్పోయారు. ఎందరో మహానుభావులు ఆ వైపు ప్రయాణం చేస్తూ వచ్చారు. అందులో మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్, కాన్సిరాం, పి శివ శంకర్ మొదలైన వారి మార్గాన్ని అనుకరిస్తూ బహుజనుల అభ్యున్నతికి పాటుపడుదామని అన్నారు. రాజ్యాధికారం వైపు ప్రయాణం అవుదామని పిలుపునిచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఐక్యమత్యంగా ఉండి పోరాడితే తప్ప హక్కులు ప్రాప్తించవు. అగ్రవర్ణాల మాయలో పడి తమ ఉనికిని పోగొట్టుకొని కాంతిని పోగొట్టుకొని నిర్వీర్యమైపోతున్న బహుజను లారా మేల్కోండి అని తెలిపారు. పార్టీలు ఏవైనా మన లక్ష్యమే మనకు ముఖ్యము అనే విధంగా ఉండాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంతలి ఆంజనేయులు, నరసింహులు, చంద్రశేఖర్, మంగలి రవి, టింగిలి నరేష్, ప్రవీణ్ కుమార్ రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**- సిఐటియు మండల నాయకులు జక్కుల ఆశన్న**

**వీపనగండ్ల మార్చి 22 (జనం సాక్షి)**
బిల్డింగ్ నిర్మాణ కార్మికుల సమస్యల పైన పోరాటం చేయడానికి సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న సిఐటియు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీపనగండ్ల మండల సిఐటియు నాయకులు జక్కుల ఆశన్న మాట్లాడుతూ శాంతియు తంగా బిల్డింగ్ కార్మికుల సమస్యల పైన ఉద్యమించడానికి వెళ్తున్న మమ్మల్ని అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. బిల్డింగ్ నిర్మాణ కార్మికులకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల కుటుంబంలో చదువుతున్న వారి పిల్లలకు స్కాలర్షిప్ మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 11 లక్షల లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భవన కార్మిక డిమాండ్లను అమలు చేయకపోతే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మరోసారి లేబర్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. పోలీసులు ముందస్తు అరెస్టు చేసిన వారిలో వెంకటేష్ గౌడ్, రామన్ గౌడ్, లక్ష్మణ్, బత్తుల రాముడు, దయ్యపు రఘు తదితర కార్యకర్తలు ఉన్నారు.




## తొలి రోజు ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

**నార్సింగి, మార్చ్ 21 జనం సాక్షి**
నార్సింగి మండల కేంద్రంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు తొలి రోజు 100 శాతం విద్యార్థులు హాజరు అయ్యారని, నార్సింగి పాఠశాల కు చెందిన 105 మంది, శేరిపల్లి చెందిన 10 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అయ్యారని అధికారులు తెలిపారు. పరీక్షా సమయంలో మండల కేంద్రంలోని పరీక్ష కేంద్రంలో జరుగుతున్న పరీక్షా సరళిని స్థానిక తహశీల్దార్ షేక్ కరీం పరిశీలించారు. పరీక్షా సరళి, వసతుల కల్పన పై సంతృప్తిని వ్యక్తం చేశారు.



## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**బిజినేపల్లి, మార్చ్ 21 (జనంసాక్షి) :** ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరి వేసుకుని ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని మంగనూరు గ్రామంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకున్నది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. మంగనూరు గ్రామానికి చెందిన దాసరి చిన్నయ్య (36) ఆర్థిక ఇబ్బందులు తేలలేక గ్రామంలోని ఓ రైస్ మిల్ దగ్గర ఉన్న డీసీఎం వ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై మృతుని భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి ఒక



కుమారుడు ఒక కూతురు ఉన్నారు.

## దళితుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

**- సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి**

**- నేడు మెదక్‌లో డిహెచ్ పిఎస్ జిల్లా మహాసభ**

**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 21 (జనం సాక్షి ):**
పాలకులు మారినా దళితుల బతుకులు మారట్లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని సీపీఐ సీనియర్ నాయకులు, జిల్లా మాజీ కార్యదర్శి అకిరెడ్డి రాజిరెడ్డి విమర్శించారు. శు క్రవారం మెదక్ లో అయన విలేకర్లతో మాట్లాడారు. దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్ పిఎస్ ) జిల్లా మూడో మహాసభలు శనివారం మెదక్ లోని టిఎన్జీవో భవన్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్రం వచ్చి 76ఏండ్లు గడిచిన నేటికీ జిల్లా లో కులవివక్ష, అంటరానితం, రెండుగ్లాసుల పద్ధతి కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు బడ్జెట్‌లో వాటాగా కేటాయించాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. జిల్లా కేంద్రంలో తొలగించిన అంబేద్కర్ విగ్రహాన్ని వెంటనే పునరుద్ధరించాలని అయన డిమాండ్ చేశారు. మెదక్ లో అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం పాలకులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు ముఖ్య అతిధిగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యేసు రత్నం అనిల్ కుమార్ లు హాజరువుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా నాయకులు సంగమేశ్వర్, వినయ్, ఎర్రదాసు, కొండి లక్ష్మణ్, కిషన్ తదితరులు ఉన్నారు.



## నల్లవల్లి,ప్యారానగర్‌లో ప్రజాబ్యాలెట్ ఓటింగ్ సిస్టం



**జిన్నారం మార్చి 21 (జనంసాక్షి)**
గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామంలో ప్రజా బ్యాలెట్ ను ఏర్పాటు చేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీ నల్లవల్లి గ్రామ పరిధిలోని ప్యారానగర్‌లో డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ప్రజా బ్యాలెట్ ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఓటింగ్ సిస్టం కొనసాగింది. ఈ కార్యక్రమానికి మహిళలు, యువకులు,యువజన సంఘాల నాయకులు భారీగా పాల్గొని డంప్ యాడుకు వ్యతిరేకంగా ఓటు వేశారు. డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని కోరుతూ 11 గ్రామాల ప్రజలు 46 రోజులుగా నిరసన ధర్నాలు చేసే కార్యక్రమాలు చేస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం ప్రజా సంఘాల ఐక్యవేదిక జేఏసీ ఆధ్వర్యంలో ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా బ్యాలెట్ వివరాలు మొత్తము 10 సెంటర్లలో పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది. 13 గ్రామాల నుంచి ప్రజలు పాల్గొన్నారు. పోలైన ఓట్లు 6,449,చెల్లనివి ఓట్లు 18, డంపింగ్ యార్డ్ అనుకూలంగా ఒక ఓటు డంపింగ్డ్ యార్డ్ కు వ్యతిరేకంగా 6430 ఓట్లు వచ్చినట్లుగా గుమ్మడిదల మండల జేఏసీ కమిటీ పేర్కొన్నారు.

## కరెంట్ షాక్‌తో యువకుడు మృతి

**మక్తల్, మార్చి 21 (జనంసాక్షి)**



మక్తల్ మండలంలోని కర్ని గ్రామ శివారులో కరెంట్ షాక్ తో యువకుడు మృతి చెందాడు. మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని చందాపూర్ గ్రామానికి చెందిన మహేష్ విద్యుత్ శాఖలో ఒప్పంద కార్మి కుడిగా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం మక్తల్ మండలం కర్ని గ్రామ శివారులో విద్యుత్ మరమత్తులు చేస్తూ విద్యుత్ ఘాతానకి గురై మహేష్ అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. అనంతరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మఖ్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహేష్ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## నిజాయితికి మారుపేరు హరీశ్ రావు

**- ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్**

**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 21 (జనం సాక్షి):**



మచ్చలేని మనిషి నీతి నిజాయితీకి మారుపేరు అయిన హరీశ్ రావు మీద అక్రమ కేసు పెట్టడం ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనం అని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైకోర్టు తీర్పుతో ప్రభుత్వ చెంపచెల్లుమన్నదని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి అలాగే అతి ఉత్సాహం చూపిన పోలీస్ అధికారులు క్షమాపణ కోరి ఆ పాపాన్ని కడిగేసుకోవాలని హితవు పలికారు .

## కష్టజీవుల చెమట చుక్కనే కవిత్వం




**బిజినేపల్లి మార్చ్ 21 (జనం సాక్షి) :** కష్టజీవుల చెమట చుక్కనే కవిత్వమని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ రాజేందర్ సింగ్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ కవితా దినోత్సవం పురస్కరించుకొని కవి రచయిత డాక్టర్ ప్రతాప్ కౌటిళ్యను మెమోంటో, శాలువాలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. ఆంగ్ల భాషపై మక్కువతో మాతృభాషను నిర్లక్ష్యం చేస్తున్న తరుణంలో మాతృభాషలో కవిత్వం రాస్తూ తెలుగు భాష మాధుర్యాన్ని, బావ వ్యక్తీకరణకు కవిత్వం తోడ్పాటును నేటి యువతకు గుర్తు చేస్తున్నాడని కొనియాడారు. అలాగే మండలం లోని గంగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కవులుగా రాణిస్తున్న ఉపాధ్యాయులు కొములయ్య. అశోక్ కుమార్ లను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీతా ప్రతాప్, శశికళ, రాష్ట్ర మహనీయుల స్పూర్తి వేదిక చైర్మన్ రాజారాం ప్రకాష్ రత్నశేఖర్, మహమ్మద్, శ్రీకాంత్ రెడ్డి, ఇందుమతి, ప్రమీల తదితరులు ఉన్నారు.

## చిన్నశంకరంపేట తై బజార్ వేలం పాట

**చిన్నశంకరంపేట మార్చ్ 21(జనం సాక్షి)**
మండల కేంద్రంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద తై బజార్ వేలంపాట నిర్వహించారు. బహిరంగ వేలం పాటలో పలువురు వ్యాపారస్థులు పాల్గొన్నారు. రూ.10,5000వేలకు నిదురబోయిన దత్తు వేలంపాట ద్వారా చేజిక్కించుకున్నారు. దీంతో తైబజార్ వసూలు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ బాబు ఎంపీడీవో దామోదర్ ఈవో ప్రదీప్ నాయకులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా పెద్దిరాజు పెద్దమ్మ కళ్యాణోత్సవం



**చిన్న శంకరంపేట మార్చ్ 21( జనం సాక్షి)**
మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో పెద్దమ్మ దేవాలయంలో పెద్దిరాజు పెద్దమ్మ కళ్యాణోత్సవాన్ని శుక్రవారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఉదయం అభిషేకం మధ్యాహ్నం అమ్మవారి కళ్యాణం సాయంత్రం పెద్దమ్మకు బోనాలు రాత్రి మిద్దె రాములు శిష్యుడు పరశురాములు ఒగ్గు కథ కాలక్షేపం ఉంటుందని ఆలయ కమిటీ తెలిపింది.

## చిన్న శంకరంపేటలో ఓ మోస్తారు వర్షం

**చిన్న శంకరంపేట్‌బీ మార్చ్ 21(జనం సాక్షి)**
చిన్న శంకరంపేటలో శుక్రవారం సాయంత్రం దాదాపు 20 నిమిషాల పాటు ఓ మోస్తారు వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ ఎక్కువగా ఉండటంతో ఎండ వేడిమికి గురైన ప్రజలు సాయంకాల సమయంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. వాతావరణం చల్లబడడంతో పాటు దాదాపు 20 నిమిషాల పాటు ఉరుములు మెరుపులతో కూడిన ఓ మోస్తారు వర్షం కురిసింది. చిన్నశంకరంపేట లోని మురికి నీరు రహదారిపై పొంగిపొర్లడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఒకసారిగా వాతావరణం చల్లబడడంతో ప్రజలకు కొంతమేర ఉపశమనం కలిగిందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు.

# మహిళల భద్రత కొరకే పోలీస్ షి టీమ్స్

**గద్వాల్ రూరల్ మార్చి 21 (జనంసాక్షి)**
మహిళల భద్రత కొరకే పోలీస్ షి టీమ్స్ అవగాహన కార్యక్రమాని గద్వాల మండలం గోనుపాడు గ్రామంలోని ప్రభుత్వ పాల్టెక్నిక్ కళాశాలలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గద్వాల డిఎస్పి మొగులయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలు ఎలాంటి వేధింపులకు గురైన వెంటనే షీ టీం మొబైల్ నెంబర్ 87126 70312 కు లేదా డైల్ 100కు కాల్ చేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని మహిళల రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందని విద్యార్థులను వేధింపులకు గురిచేసిన ర్యాగింగ్ చేసిన స్కూల్లో కళాశాలలో బస్ స్టాప్ ఇతర నిర్మానుష ప్రాంతాలలో ఎవరైనా సమాచారం అందిస్తే షీ టీం బృందాలు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారి భరతం పడతారని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని



తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్రావు షీ టీం సభ్యులు శేషన్న దివ్యవాణి హనుమంతు అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ విగ్రహానికి 20 వేల ఆర్థిక సహాయం



**- పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి**

**శివ్వంపేట మార్చి 21 జనంసాక్షి:**
మండల పరిధిలోని చిన్న గొట్టుముక్ల గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న శివాజీ మహారాజ్ విగ్రహానికి శివ్వంపేట పాక్స్ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి శుక్రవారం 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శివాజీ యూత్ సభ్యులు మాట్లాడుతూ అడగగానే కాదనకుండా శివాజీ మహారాజ్ విగ్రహానికి ఆర్థిక సహకారం అందించిన వెంకట్రాం రెడ్డికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ సభ్యులు సీవీఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దల సమక్షంలో సమస్యలను పరిష్కరించుకోవాలి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్**

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 21 (జనం సాక్షి)**
జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం న్యాయ సేవ సదన్ భవనం లొ సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో వివిధ వర్గాల ప్రతినిధులకు న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ కులాల




మతాల వారీగా కమ్యూనిటీ హాలు నిర్మించుకొని అందులో తగు వివాదాలు పరిష్కరించే విధంగా పెద్దల సమక్షంలో సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

# కళాశాలలో బాత్ రూంలకు ఏర్పాటుకు సహకారం

**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 21 (జనం సాక్షి):**
మెదక్ పట్టణ కేంద్ర ములోని ప్రభుత్వ పాలిటెక్నిక్ మహిళా కళాశాలలో విద్యార్థినులకు సరైన బాత్ రూంలు లేక అవస్థలు పడుతున్న విషయం ఏ పి ఆర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి దృష్టికి కళాశాల ప్రిన్సిపల్ భవాని తీసుకెళ్ళింది. ఇందుకు స్పందించిన ఆయన రూ. 3 లక్షలు వెచ్చించి అల్యూమినియంతో తయారుచేసిన మూడు కంటైనర్ శౌచాలయాలను అందజేశారు. వాటిని శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకుల సమక్షంలో ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ భవాని మాట్లాడుతూ కళాశాలలో నెలకొన్న సమస్యలను ప్రభాకర్ రెడ్డి దృష్టికి



తీసుకెళ్లగా వెంటనే స్పందించి శౌచాలయాలను ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బాత్రూమ్ లో సమస్య పరిష్కారం కావడంతో కళాశాల అధ్యాపకుల బృందం భవాని కుమార్ శ్రీదేవి శర్మన్, సుమిత్ర, సురేష్ రెడ్డి, జివి సుబయ్య శ్రీనివాస్,విద్యార్థినిలు సంతోషం వ్యక్తం చేశారు.

# రూ. 61 వేలకు కొల్చారం తైబజార్ వేలం పాట

**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 21 (జనం సాక్షి):**
మెదక్ జిల్లా లోని మండల కేంద్రమైన కొల్చారం లో తై బజార్ వేలం పాట గ్రామపంచాయతీ కార్యాలయం శుక్రవారం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ వేలంకు మండల పంచాయతీ అధికారి కృష్ణవేణి పర్యవేక్షణలో వేలం పాటలో పలువురు పాల్గొన్నారు. 2025-26 సంవత్సరానికి గాను గ్రామానికి చెందిన బ్యాగరి నగేష్ 61 వేల రూపాయలకు వేలంపాట లో దక్కించుకున్నారు. 12 నెలల పాటు చిరు వ్యాపార్ల



వద్ద తైబజార్ వసూలు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ వేలం పాటలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాగునీరు వృధా చేయెుద్దు

**- మండల విద్యాధికారి నరసింహులు**



**వీపనగండ్ల మార్చి 22 (జనం సాక్షి)**
మండల కేంద్రంలోని పీఎం శ్రీ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో నీళ్ల శుద్ధి కర్మాగార యంత్రాన్ని మండల విద్యాధికారి నరసింహులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛమైన నీరు తాగడం వలన ఆరోగ్యంగా ఉంటారని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. త్రాగునీరు ను విద్యార్థులు వృధా చెయ్యకుండా అవసరం మేరకు నీళ్లను త్రాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయి లత, సి ఆర్ పి వెంకటేష్, ఉన్నత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారంలో లేకున్నా ప్రజల గుండెల్లో

**- సిపిఐ నేత విజయ రాములు**

**వనపర్తి,మార్చి21(జనంసాక్షి):** కేంద్ర, రాష్ట్రాల్లో సిపిఐ అధికారంలో లేకున్నా ప్రజల గుండెల్లో సురక్షిత స్థానం ఉందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కె. విజయ రాములు అన్నారు. శుక్రవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, దేశంలో పార్టీ ఆవిర్భవించి డిసెంబర్ 26, 2024 నాటికి 100వ సంవత్సరంలోకి అడిగి పెట్టిందన్నారు. దేశంలో ఉండేళ్ల చరిత్ర గల ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. శత జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీలో సిపిఐ పక్ష నేత కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ హాజరవుతున్నారు. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు జిల్లా కార్మిక సభ్యులు కళావతమ్మ , శ్రీరామ్,రమేష్, గోపాలకృష్ణ, నేతలు పృథ్వినాదం, వంశీ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# భూపరిహారంపై వివాదం



**- తమకంటే తమకే ఇవ్వాలని రైతులు, ఆలయ అధికారులు పట్టు**

**చారకొండ, మార్చి 21 (జనంసాక్షి)**
మండలంలోని కమాల్ పూర్ లో సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయానికి చెందిన 51 ఎకరం 32 గుంటల భూమి డీఎల్ ఐ కాలు నిర్మాణంలో పోవడం జరిగింది. ఇదివరకే ఈభూములపై ప్రజాసేకరణ జరిగింది. ఇందుకుగాను ప్రభుత్వం ఎకరాకు రూ.5.30 లక్షలు చొప్పున మంజూరు చేసింది. శుక్రవారం కమాల్ పూర్ కల్వకుర్తి ఆర్డీవో శ్రీను అధ్యక్షతన డిండి -నార్లాపూర్ ఎత్తిపోతల పథకం కాల్వ నిర్మాణంలో భాగంగా మంజూరైన భూపరిహారంపై గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా దేవాదాయశాఖ అధికారులు, దేవాలయ భూములను సాగు చేస్తున్న రైతులు భూపరిహారం మాకే కావలంటే మాకే కావాలని పట్టు పట్టారు. 1954 నుండి భూములను సాగుచేస్తూ కాపాడుకుంటూ కరువును ఎదుర్కొంటు జీవిస్తున్న తమకే పరిహారం చెల్లించాలని ఆర్డీవో శ్రీనును కోరారు. ఏళ్ల తరబడి దేవాలయ భూములను అక్రమంగా సాగు చేస్తూ ఎన్నడు కూడా కిస్తులు చెల్లించలేదని, సమావేశాలు ఏర్పాటు చేసి నోటీసులు ఇచ్చిన ఎవ్వరు కూడా హాజరు కాలేదని సీతారామచంద్రస్వామి దేవాలయం పేరుమీదనే పట్టాలు ఉన్నాయని పరిహారం దేవాలయానికే చెల్లించాలని దేవాదాయ శాఖ అధికారులు ఆర్డీవో శ్రీనును కోరారు. ఆలయానికి భూములున్నా ఆదాయం లేక అభివృద్ధి జరగడం లేదు. ఆలయ భూమ లకు మంజూరైన పరిహారం ఇవ్వాలంటే ఎలా అని దేవాదాయశాఖ అధికారులు ప్రశ్నిం చారు. కార్యక్రమంలో తహసీల్దార్ అద్దంకి సునిత, దేవాదాయశాఖ ఏసీ మదనేశ్వర్ రెడ్డి, దేవాదాయ తహసీల్దార్ గిరిధర్, ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఆలయ ఈవో స్వర్గం ఆంజనేయులు, మేనేజర్ నిరంజన్, డీఎల్ఐ ఏఈ సుభాషిని, డీఎల్ఐ విశ్రాంత తహసీల్దార్ సుల్తాన్, ఆర్ ఐ భరత్ గౌడ్, కార్యదర్శి రవి, మాజీ జడ్పీటీసీ భీముడునాయక్, నర్సింహరెడ్డి, దేరం లక్ష్మణశర్మ, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధనలక్ష్మి జాతర ఉత్సవాలు

**శివ్వంపేట మార్చి 21 జనంసాక్షి :**
మండల కేంద్రమైన శివంపేటలో కొలువైన ధనలక్ష్మి అమ్మవారి జాతర ఉత్సవాలు ప్రతి సంవత్సరం రెండు రోజులపాటు జాతర వేడుకలు, అమ్మవారి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఆలయ నిర్వాహకులు ఇసుగారి నర్సయ్య పర్యవేక్షణలో గురువారం ఏడాది జాతర ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమైనవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఒగ్గు వారితో ఆలయ నిర్వాహకులు అమ్మవారి ఎదుర్కొలు కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం చేపట్టారు. రాత్రికి అమ్మవారి కి సంబంధించిన కథలను కళ్యాణ ఘట్టాలను భక్తులకు కథలు రూపంలో వివరించారు. శుక్రవారం ఉదయం అమ్మవారికి వేద పండితుల పర్యవేక్షణలో పంచామృతాలతో అభిషేకం, ఆ తర్వాత ఆలయం ముందు పటం, మధ్యాహ్నం ఒగ్గు వారి కథలు, సాయంత్రం పోతురాజు గావు, దేవాలయం చుట్టూ



ప్రదక్షణగా బండ్లు బోనాల ఊరేగింపు వైభవోపేతంగా జరిగాయి. జాతర ఉత్సవాలకు ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, సాధారణ భక్తులు హాజరై దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొందరు మహిళా భక్తులు అమ్మవారి కళ్యాణానికి హాజరై ఒడిబియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తన్మయత్వం పొందారు.

# మంత్రి పొన్నంపై ఆరోపణలు మానుకోవాలి

**- సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి**



**హుస్నాబాద్,మార్చి21(జనంసాక్షి) :**
హుస్నాబాద్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం స్థల వివాదం విషయంలో కొందరు వ్యక్తులు మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. ఈ మేరకు హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 265 సర్వే నెంబర్ లో నాలుగు ఎకరాల నాలుగు గుంటల భూమి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి సంబంధించిందని, 264 సర్వే నెంబర్ లో గల 4 ఎకరాల 8 గుంటల భూమి ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిందని ఆయన తెలిపారు. కాగితాల ప్రకారం ఎల్లమ్మ టెంపుల్ ఉన్న నాలుగు ఎకరాల నాలుగు గుంటల భూమి కంటే ఒక ఇంచు భూమి ఎక్కువగా ఉన్న సదరు వ్యక్తులు ఆ భూమిని తీసుకోవచ్చని పేర్కొన్నారు.

# 26న సంత వేలం

**చారకొండ మార్చి 21(జనంసాక్షి):**
ఈనెల 26న చారకొండ గ్రామపంచాయతీ నందు ఉదయం 10 గంటలకు గొర్రెలు, మేకల సంత వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ప్రత్యేక అధికారి ఇసాక్ హుస్సేన్, గ్రామపంచాయతీ కార్యదర్శి గణేష్ లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ఈనెల 25న సాయంత్రం 4 గంటల వరకు రూ. 50,000 డిపాజిట్ చేసి గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేసి వేలంలో పాల్గొనాలని వారు కోరారు.

# కొల్చారం ఎంపీడీవోగా రఫిక్ ఉన్నిసా



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 21 (జనం సాక్షి ):**
కొల్చారం ఎంపీడీవోగా రఫిక్ ఉన్నిసా శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. పెద్ద శంకరంపేటలో విధులు నిర్వహించిన రఫిక్ ఉన్నిసా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సరైన సేవలు అందిస్తానని గ్రామాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తానని ఆమె తెలిపారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె అన్నారు. నూతనంగా ఎంపీడీవో బాధ్యతలు తీసుకున్న రఫిక్ ఉన్నిసా ను కార్యాలయ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు.

# అల్లాదుర్గంలో ఇఫ్తార్ విందు

**అల్లాదుర్గం మార్చి21 (జనంసాక్షి)**
రంజాన్ పండగను పురస్కరించుకుని ంండల కేంద్రమైనా అల్లాదుర్గంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు పీఏసీఎస్ డైరెక్టర్ ప్రేమ్ మార్ అధ్వర్యంలో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.పండగలను హిందూ ముస్లీంలు సోదరబావంతో జరుపుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్, సుబాని, కరీముల్లా, రషీద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# బులియన్ అసోసియేషన్ అధ్యక్షునిగా రాజేష్



**జడ్చర్ల, మార్చి 21 (జనం సాక్షి):**
జడ్చర్ల స్వర్ణకార బులియన్ అసోసియేషన్ అధ్యక్షునిగా గోల్కొండ రాజేష్ ఎన్నికయ్యారు. మున్సిపాలిటీ పరిధిలోని స్వర్ణకార సంఘం కార్యాలయంలో బులియన్ అసోసియేషన్, స్వర్ణకార సంఘం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బులియన్ అసోసియేషన్ అధ్యక్షులుగా గోల్కొండ రాజేష్, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, జగదీష్, ప్రధాన కార్యదర్శిగా రాజగోపాల చారి, స్వర్ణకార సంఘం అధ్యక్షునిగా చర్లపల్లి భాస్కర్, ఉపాధ్యక్షులుగా రాజేష్, ఇరవేంటి రాఘవేందర్, గోల్కొండ తేజ, ప్రధాన కార్యదర్శిగా మాధవ చారిలు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులను మాజీ వార్డు మెంబర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగదీశ్ చారి శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ సభ్యుల అందరి సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో స్వర్ణకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరుములు, మెరుపులతో మోస్తారు వర్షం



**న్యాల్ కల్, మార్చి 21, (జనం సాక్షి) :** మండలంలోని పలు గ్రామాల్లో ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన మోస్తారు భారీ వర్షం కురిసింది. శుక్రవారం సాయంత్రం నుండి దాదాపు గంటన్నరకు పైగా పలుచోట్ల మోస్తారు భారీ వర్షం కురిసింది. మండల కేంద్రమైన న్యాల్ కల్ తో పాటు గుంజేటి, గంగువార్, హద్దునూర్, రామతీర్థం, వడ్డీ, మిర్జాపూర్ (బి), మామిడిగి, తదితర గ్రామాల్లో వర్షం కురిసింది. భారీగా వీచిన గాలులతో పలుచోట్ల పలు వృక్షాలు రోడ్లపై నేల వారాయి. గంగువార్ ప్రధాన కూడలి వద్ద వరద నీరు అధికంగా వచ్చి చేరడంతో వాహనాలు, ప్రయాణికుల రాకపోకలకు అసౌకర్యంగా, ప్రమాదకరంగా మారింది. భారీగా వీచిన గాలులతో మండలంలో గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

# ఆర్మీ జవాన్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

**చారకొండ, మార్చి 21 (జనంసాక్షి)**




మండల పరిధిలోని బోడబండ తండాకు చెందిన ఆర్మీ జవాన్ మహిపాల్ నాయక్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షిం చాలని జవాన్ కుటుంబ సభ్యులు లస్కర్ నాయక్ శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం 2004 లో ప్రాణాలర్పించిన ఆర్మీ జవాన్ మహిపాల్ నాయక్ విగ్రహాన్ని 2005 ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గురువారం రాత్రి గుర్తు తెలయని దుండగులు విగ్రహాంలోని ముక్కును ధ్వంసం చేయడం దారుణమని అన్నారు. ఈసంఘటనకు పాలప్పడిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.